## కార్మిక శాఖా మంత్రిని సత్కరించిన.... చెల్లి అశోక్



**ముమ్మిడివరం పెన్ పవర్ నవంబర్ 8:**ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర యస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ దంపతులు శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సమర్థుడైన యువ నాయకుడిని కార్మిక శాఖా మంత్రిని చేసి తెలుగు దేశం పార్టీ గౌరవించిందని ,రాష్ట్రంలో గల కార్మిక సమస్యలపై న్యాయం చేస్తారని అయన కోరారు.యువ నాయకత్వంతో శాసన సభ్యులు అందరూ కలిసికట్టుగా ప్రజాసేవ చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి,జనసేన నాయకులు, ఉప్పూడి సర్పంచ్ రంబాల రమేష్, తెలుగు దేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి నాగరాజు, యస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి గోపి, కాశి లాజర్, నీతిపూడి వంశీ,గోదాసి గణేష్ పాల్గొన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# గోదావరి పై వంతెన నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్





**పి గన్నవరం,, పెన్ పవర్ నవంబర్ 8** :గంటి పెదపూడి లంక, ఊడిమూడి లంక మధ్య వశిష్ట గోదావరిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులు గుత్తేదారులను ఆదేశించారు. శనివారం ఆయన పి గన్నవరం మండలంలోని ఊడిమూడి లంక, బూరుగులంక , అరిగెల వారి పేట , పెదపూడి లంక గ్రామాలను బాహ్య ప్రపంచంతో కలుపుతూ ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు నిధులతో రూ 49.50 కోట్ల తో వశిష్ట గోదావరిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. సంబంధిత బ్రిడ్జ్ కు అప్రోచ్ రోడ్డు నిర్మించడానికి ఎంత మేరకు మట్టి అవసరమని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డిని అడగగా ఇంకా 25 వేల క్యూబిక్ మీటర్ల మేర మట్టి అవసరమవుతుందని ఆయన తెలిపారు. ఈ వంతెనను 10 స్పాన్స్ కలిగి ఒక్కొక్కటి 34.2 మీటర్ల పొడవు 7.5 మీటర్ల వెడల్పు తో నిర్మిస్తున్నామని.. ఇప్పటికే 40% వరకు నిర్మాణం పూర్తయిందని .. 21 కోట్ల రూపాయల బిల్స్ అప్లోడ్ చేశామని పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు కలెక్టర్కు వివరించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి రైతులకు 4.32 ఎకరాలకు రూ 2.50 కోట్ల రూపాయలు చెల్లించాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బ్రిడ్జి నిర్మాణానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని.. త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను గుత్తేదారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు, పి గన్నవరం తహసిల్దార్ పల్లవి, పి గన్నవరం ఎంపీడీవో ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ కొండలరావు, అసోసియేట్ ఇంజనీర్స్ ఎంటర్ప్రైజ్ కాంట్రాక్టర్ పిఎస్ రాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముసురిమిల్లి ప్రాజెక్టు కాలువకు గండి పడే ప్రమాదం



**దేవీపట్నం,పెన్ పవర్,నవంబర్8:**ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువకు చిన్న భీంపల్లి గ్రామంలో ఎర్ర చెరువు నుండి తక్షణమే పూడికతీత తీయాలని అధికారులకు ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ,దేవీపట్నం మండలం చిన్న భీంపల్లి గ్రామంలో ఎర్ర చెరువు నుండి ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువకు తక్షణమే పూడికతీత ప్రారంభించి ఆదివాసి,గిరిజనేతర రైతులు పంటలకు సక్రమంగా సాగునీరు అందించాలన్నారు.చిన్న భీంపల్లి ఎర్ర చెరువు నుండి దేవారం,శరభవరం ఎస్.రామన్నపాలెం గ్రామం వరకు తక్షణమే ముసురు మిల్లి ప్రాజెక్టు కాలువకు పూడికతీత తీయాలన్నారు. ముసురుమిల్లి ప్రాజెక్టు అధికారులకు విజ్ఞప్తి చేశారు.చిన్న భీంపల్లి ఎర్ర చెరువు నుండి పూడిక తీత తీయకపోవడంతో ప్రాజెక్టు కాలువకు గండి కొట్టే ప్రమాదం ఉందన్నారు.ప్రస్తుతం రైతులు పండిస్తున్న పంటలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన కాలువకు పూడుకుతీత పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ దేవీపట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి: కలెక్టర్ నాగరాణి





- ఓడిన, గెలిచిన ఒకే స్ఫూర్తితో ఉంటే విజయం సొంతం
- ఆరోగ్యం, మానసిక వికాసం, శరీర దారుఢ్యములకు క్రీడల అవసరం

**పోడూరు (భీమవరం), పెన్ పవర్, నవంబర్ -8:**
విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ సిహెచ్ నాగరాణి సూచించారు.శుక్రవారం భీమవరం ఎస్.సి.హెచ్.బి.ఆర్.ఎం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అంతర్ జిల్లాల 68వ స్కూల్ గేమ్స్ అండర్ 14, 17, 19 బాల బాలికల రోప్ స్కిప్పింగ్, మాల్కంబ్ టోర్నమెంట్ - 2024-25 ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని గెలుపు ఓటమిలను ఒకే స్ఫూర్తితో భావించి ఆసక్తి కనపరిస్తే విజయం మీ సొంతమవుతుందన్నారు. ఆటల ద్వారా ఆరోగ్యం మానసిక వికాసం శరీర దారుఢ్యం పొందవచ్చునని స్పష్టం చేశారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఏదైనా ఆటను అభ్యసిస్తే భవిష్యత్తులో గొప్ప క్రీడాకారులుగా రాణించగలరన్నారు. భీమవరంలో జరుగుచున్న ఆటల పోటీల్లో 26 జిల్లాల నుండి సుమారు 650 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలుపుతూ, వీరందరినీ జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ పి ఎం ఎస్ మల్లేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇవివిఎన్ఎస్ఎస్ఎస్ బివిఎల్ నారాయణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జిపిసి రాజశేఖర్ రాజు, డివి రామభద్రరాజు, ఫిజికల్ డైరెక్టర్ బి.గంగా మహేష్, అండర్ 14,17 స్కూల్ గేమ్స్ సెక్రటరీ కె.అలివేలుమంగ, అండర్ 19 కె.జయరాజు, ఎస్ ఏ పి ఈ ప్రెసిడెంట్ బి.జాన్సన్, సెక్రటరీ ఎండి కుద్దూస్, డిఎన్ఆర్ కాలేజీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోకరాజు వెంకట నరసింహారాజు, సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ రాజు, స్కూల్ కరస్పాండెంట్ కూనప రాజు రామకృష్ణంరాజు, హెచ్ఎం బి.శ్రీనివాసరావు, ఎంఈఓ 1%ద% 2 ఎన్.శ్రీనివాస్, వేంద్ర వెంకటేశ్వరరావు, 26 జిల్లాల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కట్టమూరులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి పర్యటన



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబరు 8 :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో శుక్రవారం పర్యటించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిక్కిన విశ్వేశ్వరరావు స్వగృహానికి విచ్చేసిన మంత్రికి కూటమి నాయకులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్, బిక్కిన విశ్వేశ్వరరావులు వర్తమాన రాజకీయ పరిస్థితులతో పాటు పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిక్కిన శ్రీరామ్ ప్రసాద్, ఏలేటి సుబ్బారావు, ఏలేటి సత్తిబాబు, నలమాటి సత్తిబాబు, మేడిది శ్రీనివాస్, అడపా గంగాధర్, పెద్ది ధర్మరాజు, అడపా శివదుర్గ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమికి బీటలు తప్పవా?!





- రాష్ట్రంలో నాలుగు నెలల పాలన మూణ్ణాళ్ళ ముచ్చటేనా?!
- స్థానిక సంస్థల ఎన్నికల పట్టు కోసం సభ్యత్వాల జోరు దేనికి చిహ్నం?!

**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 8:** రాష్ట్రాన్ని ఏలుతున్న కూటమి నాయకులది ఒకటే మాట ఒకటే బాట అని మీడియా ద్వారా నాయకులు బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. సంతోషమే కానీ క్షేత్రస్థాయిలో పట్టణాలు, గ్రామాల్లో పరిస్థితులు ప్రకటనలకు భిన్నంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలో భాగస్తులైన జనసేన అధికారంలో భాగస్వామి కాక ముందు జనసేన కార్యకర్తలకు సభ్యత్వంతో పాటు, వారి కుటుంబ భద్రత కోసం ఇన్సూరెన్సు చేయించి ప్రమాదవశాత్తు జనసేన పార్టీ కార్యకర్త మరణిస్తే కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకుని ప్రజా మన్ననలు పొందుతూ నెమ్మదిగా ఎదుగుతూ వచ్చింది. అలాగే కూటమిలో మరో భాగస్వామి బిజెపి పార్టీ కేడర్ను రాష్ట్రంలో విస్తరిస్తూ కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలని క్షేత్రస్థాయి నాయకులకు సూచించింది. అలాగే సభ్యత్వాల నమోదు, ఇన్సూరెన్స్ అంశాలపై దృష్టి పెట్టి ప్రజలను పార్టీకి దగ్గర చేసేందుకు తమ కార్యకర్తల ద్వారా శత విధాలా ప్రయత్నిస్తూ క్యాడర్ను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీంతో టీడీపీ జనాల్లో పట్టు కోల్పోకుండా ఉండేందుకు తమ కూటమి భాగస్వాములు పయనిస్తున్న బాటలోనే ముమ్మరంగా సభ్యత్వం నమోదు కార్యక్రమాలు చేపట్టింది. అయితే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో వైసిపి నాయకులను కార్యకర్తలను కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన పార్టీల్లోకి చేర్చుకోవడమే ప్రధాన ఉద్దేశం అయినప్పటికీ క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా జరుగుతుంది. టిడిపి కార్యకర్తలు జనసేన, బిజెపి పార్టీలోకి, జనసేన బిజెపి కార్యకర్తలు టిడిపిలోకి చేరడం వంటి ఘటనలతో వ్యవహారం కలగూరగంపగా తయారయ్యింది. దీంతో క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య పోటీ పెరగడం ఒకరిని ఒకరు విమర్శించుకోవడం వంటి సంఘటన కూడా జరుగుతున్నాయి. పైగా టిడిపి లో నెగ్గిన ఎమ్మెల్యేలు మిగతా రెండు పార్టీల స్థానిక నాయకులకు, కార్యకర్తలకు ఏ విధమైన సమాచారం ఇవ్వకుండానే వ్యవహారాలు చక్కబెడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరో ప్రక్క గత ఎన్నికల్లో టీడీపీ పై పోటీ చేసి ఓటమిపాలైన వైసిపి నాయకులను, టిడిపిని గట్టిగా వ్యతిరేకించిన వైసిపి కార్యకర్తలను జనసేన పార్టీ తన అక్కున చేర్చుకోవడం టిడిపి నాయకులకు మింగుడు పడటం లేదు. కూటమి ఓటమి కోసం ప్రయత్నించిన వారే మళ్లీ ఏదో ఒక కూటమి పార్టీలో చక్రం తిప్పుతూ ఉంటే సామాన్య కార్యకర్తలకు చేదు గుళిక మింగినట్లు ఉంటుంది అనేది తోసిపుచ్చేయలేని అంశం. అందువల్లే గ్రామాల్లో, పట్టణాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న చోటా మోటా నాయకులు కార్యకర్తలకు సర్ది చెప్పలేని పరిస్థితిలో తలలు పట్టుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిలు ఇలా ఉంటే కూటమి ప్రభుత్వానికి బీటలు తప్పవా అనే సందేహం సామాన్యుల లో ఉంది.

ఇదిలా ఉంటే ఇటీవల రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వైసిపి నాయకులు విమర్శించడానికి అవకాశం కల్పించింది. క్యాబినెట్ మీటింగ్ లో చర్చించి, ప్రకటించవలసిన సున్నిత మైన అంశాన్ని పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖను విమర్శించడం హోం మినిస్టర్ ను కించ పరిచినట్లు కాదా అని పలువురు సీనియర్ కూటమేతర నాయకుల విమర్శలకు బదులు ఇవ్వవలసిన బాధ్యత పవన్ కళ్యాణ్ పై ఉంది. ఇటువంటి ఆవేశపూరిత ప్రకటనలు కూటమిని కలిసి ఉండేటట్లు చేయగలవా? కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలన మూణ్ణాళ్ళ ముచ్చటే అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

కూటమిలో ఉన్న టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు బిగించే ఉద్దేశ్యంతోనే ఎవరికి వారు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పార్టీ సభ్యత్వాల కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. గ్రామాల్లో వైసిపి పార్టీ ఉందా లేదా అనేది ప్రశ్నార్థకంగానే మారింది. అయితే కూటమి మూడు పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలకు తమ అభ్యర్థులను బలపరుచుకొనే స్థితిలోనే రాజకీయాలు నడుస్తున్నట్లు వినికిడి. స్థానిక సంస్థల్లో పట్టు కోసం ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తుండడం దేనికి చిహ్నం అని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పార్టీ పెద్దలు ఓటమి నేతలు అంతా కలిసే ఉన్నామని మరో 10 ఏళ్లపాటు కలిసే ఉంటామని వేదికలపై ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ మూడు పార్టీల నేతలు ఎవరికి వారేగా వ్యవహారాలు చక్కబెడుతుండడం ప్రజలు గమనిస్తున్నారు. ప్రతిపాడు నియోజకవర్గంలోని రైతులపూడి, శంఖవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల్లో ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితులు నెలకొడంతో ప్రజలు ఏ పార్టీకి జై కొట్టాలో తెలియని స్థితిలో ఉన్నారు.

# దోపిడీ, పీడన , అసమానతలు లేని సమాజం కోసం అమరుల స్ఫూర్తితో పోరాడాలి




● ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

**గొల్లప్రోలు నవంబర్ 8 పెన్ పవర్ :** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరుల ను స్మరించుకుంటూ ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ మరియు ప్రదర్శన పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామంలో జరిగింది. ఈ సభకు ఏఐఎఫ్టియు జిల్లా నాయకులు డి మూర్తి అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. సభ అనంతరం గ్రామంలో ఎర్రజెండాలు చేతపట్టి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో దోపిడీ, పీడన, వివక్షత, అంటరానితనం, వంటే సమస్యలు రూపుమాపాలని, అసమానతలు లేని సమ సమాజం కోసం విప్లవోద్యమం లో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు వలన పేదోడు మరింత పేదోడుగాను, ధనవంతుడు మరింత ధనవంతులు గాను అవుతున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుపెడుతున్నారని, నిరుద్యోగ శాతం పెరిగిపోయిందని విమర్శించారు. ప్రజల కోసం పోరాడుతున్న ప్రగతిశీల శక్తులపై, అభ్యుదయవాదులపై, తప్పుడు కేసులు పెట్టి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. పేదల పక్షాన గొంతు విప్పిన ప్రొఫెసర్ సాయిబాబాను అన్యాయంగా పదేళ్లు జైల్లో పెట్టి నిర్బంధించారని గుర్తు చేశారు. ఆదివాసి హక్కుల కోసం, అడవి, అటవీ ఉత్పత్తుల పరిరక్షణకై ఉద్యమిస్తున్న వారిని బూటకపు ఎన్కౌంటర్లతో చంపుతున్నారన్నారు. ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దోపిడీ, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా, సమ సమాజం కోసం పోరాడడమే అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీఆర్సిఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, పారిశుధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏఐఎఫ్టియు జిల్లా నాయకులు గుడాల చార్లెస్, కేశవరపు వీరన్న, గొర్లశివ, దరిసే చంటి, కొరకంటి తాతీలు, బోడపాటి విష్ణు, పలువురు గ్రామస్తులు తదితరులు ప్రసంగించారు.

## గంగాలమ్మ అమ్మ వారి అన్నసంతర్పణ లో పాల్గన్న జ్యోతుల



**గొల్లప్రోలు నవంబర్ 8 పెన్ పవర్ :** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో వేంచేసియున్న గంగాలమ్మ అమ్మ వారి వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా దుర్గాడ గ్రామస్తుల గ్రామ దేవత గా ఆరాధింపబడుతూ కాపాడుతున్న అమ్మ వారి కరుణా కటాక్షం వల్ల ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు.అనంతరం అమ్మ వారిని కనూలారా వీక్షించి భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు వెలుగుల సతీష్, ఆకుల అర్జున్, మేడి బోయిన శ్రీను పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సీమంతాలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ





**వై రామవరం,పెన్ పవర్,నవంబర్ 8 :** మండలంలోని పెద్ద ఊలెంపాడు గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయంతో సామూహిక సీమంతాలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

ప్రస్తుతం చలికాలం కావడంతో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా గిరిజన మహిళలకు సామూహిక సీమంతాలు చేయడం జరిగిందన్నారు. అనంతరం బొగ్గుల కాటంరెడ్డి మాట్లాడుతూ గిరిజన సంప్రదాయాల పాటిస్తే గిరిజనులుగా అవుతారని అన్నారు. ఈ ఆచార వ్యవహారాలు చట్టంలో పొందుపరిచి ఉన్నదని తెలిపారు. గిరిజనులు అందరూ వారి రిజర్వేషన్ల దృష్ట్యా గిరిజన సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఇతర దేశ ఆచారాలను ప్రోత్సహించి, గిరిజన ఐక్యతను దెబ్బ తీసుకోవద్దని గిరిజనులందరూ వారి ఐక్యతను,హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం తోట రామకృష్ణ మాట్లాడుతూ గిరిజనులకు వచ్చే ధార్మికపరమైన సమస్యలకు గిరిజన ఆచార వ్యవహారాలకు భంగం కలిగించే వ్యక్తులపై పోరాటం చేస్తున్న గిరిజనులకు చట్టపరమైన సహాయం చేయుటకు కాటం రెడ్డితో కలిసి హిందూ నేషన్ ఫౌండేషన్ పనిచేస్తుందని దానికోసం ధార్మిక పెద్దలు గిరిజనులు కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, చోడి రాంబాబు, రాజకుమార్ రెడ్డి,తోట సూర్యకుమారి, కార్మిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా మార్టుల సమస్యలు పరిష్కరించాలి.




**పెనుమంట్ర, పెన్ పవర్,నవంబర్-08:** మహిళా మార్టులలో బలవంతపు సరుకుల కొనుగోలు ఆపాలని డిమాండ్ చేస్తూ, తహసిల్దార్ మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాల వద్ద వివోఏలు ధర్నా నిర్వహించి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు మాట్లాడుతూ మహిళా మార్టులలో సంఘ సభ్యులచే బలవంతపు కొనుగోళ్లు ఆపాలని డిమాండ్ చేశారు. గత ఏడు నెలలుగా వివోఏలకు బకాయి పడిన వేతనాలు చెల్లించాలని అన్నారు. కాల పరిమితి సర్క్యులర్ రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ముందుగా స్థానిక బస్టాండ్ నుండి వివో ఏలు మెయిన్ రోడ్డు లో ప్రదర్శన నిర్వహించి ధర్నా అనంతరం తహసిల్దార్ బి అనిత కుమారికి, ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తికి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ పాదుషా, సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, గుర్రాల సత్యనారాయణ, వివో ఏలు జి లక్ష్మి, ఎస్ శేషారత్నం, సిహెచ్ అనురాధా, పి లక్ష్మి కుమారి, కే రామలక్ష్మి, పి లలితా తదితరులు పాల్గొన్నారు.

## కె గంగవరం విఆర్ఓల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 8:** కె గంగవరం మండలం వీఆర్వోల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగింది.విఆర్వోల సంఘం అధ్యక్షులుగా మాగాపు వీరభద్రం, ఉపాధ్యక్షులుగా వానపల్లి వి వి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా పామర్తి రామారావు, కార్యదర్శిగా కొమ్ము వెంకటేశ్వరరావు, కోశాక అధికారిగా దార్ల అమ్మాజీ, జుత్తుక రమేష్ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాసిల్దార్ మృత్యుంజయరావుకు తెలియజేశారు.

## గిరిజన రైతులకు లాభాలు తెచ్చి పెడుతున్న నీలం వంకాయలు



**వై రామవరం,పెన్ పవర్, నవంబర్ 8 :** ఏజెన్సీల్లో గిరిజనులు పండిస్తున్న నీలం వంకాయల వల్ల లాభాలు వస్తున్నాయని రైతులంటున్నారు.

ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఏజెన్సీ వంకాయలకు ధర గిరాకీ గానే ఉంటుందని రైతులు అంటున్నారు. ప్రస్తుతం 10 కేజీల వంకాయలు 400 రూపాయలు ధర పలుకుతుందని, డిక్కీ వంకాయలకు రెండు వేల రూపాయలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులు వేసిన వంకాయ తోటలను బట్టి ఐదు నుండి పది డిక్కీల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. ఇదే రేటు కొనసాగితే రైతులు ఆర్థికంగా బలపడతారని తెలిపారు.

## కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగం పొందిన అభ్యర్థులు.



**అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 8 :**
వికాస వారి ద్వారా ది అమలాపురం కళాశాలలో జరిగిన ఉద్యోగ మేళాలో పానాసోనిక్ కంపెనీ లో సెలెక్ట్ అయి సోమవారం ఉద్యోగంలో చేరడానికి సిద్ధపడిన అభ్యర్థులు అందరూ జిల్లా కలెక్టర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ డా.మహేష్ కుమార్ రావిరాల అభ్యర్థులందరినీ అభినందించి వారిని కష్టపడి ఉద్యోగం చేయాలని పనిచేస్తూ ఇంకా పై స్థాయికి ఎలా ఎదగాలో నేర్చుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అందరూ గొప్పగా అందరూ మెచ్చుకునేలా ఎదగాలని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె లచ్చా రావు. జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ అనుసంధానం తప్పనిసరి-. ఎంపీడీవో రామకృష్ణ



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 8:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందాలంటే బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ఎంపీడీవో పి. జి. రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు ఆధార్ అనుసంధానం పై మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంరక్షణ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ బ్యాంక్ ఖాతాల తో ఆధార్ అనుసంధానం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి ఇనాక్టీవ్ లో ఉన్న బ్యాంక్ ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా అవగాహన పరచాలన్నారు. అలాగే ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి ఆధార్ కార్డు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జనన మరణ నమోదు చేయించుకొని వారిని గుర్తించి సర్టిఫికెట్లు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మి నీతి అయోగ్ బ్లాక్ కోఆర్డినేటర్ హేమమాధురి, చంద్రకళ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, జయలక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శులు ,డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి- కర్నాకుల




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 8:** జగ్గంపేట శివారు రంగవల్లినగర్ లో భద్రాసి శివ ఇల్లు గురువారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం జరిగి దగ్ధమైంది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నేతృత్వంలో ఏపీ ఆర్ సిఎస్, ఏఐఎఫ్ టియు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాలిపోయిన ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ భద్రాసి శివ రెక్క ఆడితేనేగాని డొక్కాడని పరిస్థితని, రోజు కూలీ చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటాడన్నారు. దగ్ధమైన పాకలో పక్కింటి ఆంధ్ర అనే వ్యక్తి బైకు కూడా దగ్ధమైందన్నారు. బాధితుడు రూపాయి రూపాయి కూడా పెట్టి పిల్లల చదువుల కై దాచుకున్న లక్ష రూపాయల నగదు, ఫ్రిడ్జ్, మంచం, డ్రెస్సింగ్ టేబుల్ వంటి విలువైన సామాగ్రి, వంట సామాన్లు మొత్తం కాలిపోయాయన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, పక్కా ఇల్లు నిర్మించు కొనుటకు ఆర్థిక సహకారం అందించాలని, దగ్ధమైన ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, బి.సురేష్, జాను, డాన్ శ్రీను, సోమరాజు, అర్జున్ , ఆంధ్ర తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

● ఎంపీడీవో.రామకృష్ణ




**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 8:** గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా బాల్య వివాహ నిరోధక కమిటీ చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పి .జి .రామకృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బాల్య వివాహ నిరోధక కమిటీ సభ్యులతో మండల స్థాయి సమావేశం సిడిపిఓ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా తల్లిదండ్రులు బాల్యవివాహాలు జరిపేందుకు ప్రయత్నిస్తే వారిని అవగాహనపరిచి బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీ మాట్లాడుతూ జనవరి నెల నుండి ఇప్పటివరకు సుమారు 6 బాల్యవివాహాల ను ఆపించడం జరిగిందన్నారు. మహిళ సంరక్షణ కార్యదర్శులు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాల్యవివాహాల ప్రయత్నాలపై ఎప్పటికప్పుడు సిడిపిఓ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. అవసరమైతే పోలీసుల సహకారంతో మండల స్థాయి అధికారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ రాంబాబు, సిహెచ్ఓ మేరీ, ఐసిడిఎస్ సూపరవైజర్స్ సత్యవతి, జయలక్ష్మి , వెలుగు సిసి మోహన లక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన నమ్మకమైన వైద్యాన్ని అందించాలి






● మంత్రి సత్య కుమార్

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 8 :** ఆసుపత్రికి వస్తే నాణ్యమైన వైద్యం అందిస్తారనే నమ్మకం కలిగించేలా రోగులకు వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి పి సత్యకుమార్ సూచించారు. రోగులకు నమ్మకం కలిగేలా వైద్య సేవలను అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. శుక్రవారం కాకినాడలోని నూకాలమ్మ గుడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్వే సంజీవిని ఆసుపత్రిని మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం వైద్యం పేదలకు చాలా దూరంలో ఉందన్నారు. దాని వల్ల పేద ప్రజల రకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులను,సేవలను పెంచి వాటిని మెరుగుపరుస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం వైద్యఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసి వైద్యం దూరం చేసింది అన్నారు మెడ్వే సంజీవని ఆసుపత్రిలో ఇంకా పేదలకు ప్రభుత్వమందించే వివిధ రకాల సేవలు తెల్లకార్డుదారులకు అందించేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను మంత్రి దృష్టిలో ప్రస్తావించగా దీనిపై త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు),కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ), , మెడ్వే వ్యవస్థాపకుడు టి పలనియప్పన్, మెడ్వే సంజీవని ఆసుపత్రి అధినేత డాక్టర్ నెక్కంటి సూర్య ప్రకాష్ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి - జగ్గంపేట సీఐ వైఆర్కే



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, నవంబర్ 8:** గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామంలో శుక్రవారం గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాలు, దొంగతనాల నివారణ గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు. నీలాద్రిరావుపేట గ్రామం ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున గ్రామస్తులంతా రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. బైక్ పై ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదన్నారు. పరిమితికి మించి వాహనాలు వేగంగా నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి క్షుణ్ణంగా గ్రామస్తులకు వివరించారు. ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్క విద్యార్థి, స్టాఫ్ మరియు వారి కుటంబ సభ్యులు అందరు విధిగా హెల్మెట్ ధరించి వాహనము నడపాలని సూచించారు. యువత తప్పు దోవ పట్టకుండా నివారించడానికి పెద్దలు పోలీసు వారికి సహకరించాలని సీఐ కోరారు.

# మాతా శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు





● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 8 :** ఏజెన్సీలోని మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యత సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపుహాల్లో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులతో, ఎ యన్ యం లతో, ఆశ వర్కర్లతో మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాతృ మరణాలు, శిశు మరణాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి సుఖాంతమైన డెలివర్లు చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రస్తుతం ఎంతమంది గర్భిణి స్త్రీలు ఉన్నది,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుమారు ఎంతమందికి గర్భిణీ స్త్రీలు డెలివర్లు చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖాంతమైన డెలివర్లు గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా గర్భం దాల్చినప్పటి నుండి మంచి పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో మాతృ మరణాలు, శిశు మరణాలు నిర్మూలించే బాధ్యత సంబంధిత వైద్యాధికారులపై ఉందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ డి యం %డ% హెచ్ ఓ జి.శిరీష, ఏరియా ఆసుపత్రి ఆర్ యం వెంకట ఇందిరా, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ టి శేషారెడ్డి, డాక్టర్ ఆదిలక్ష్మి, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు, సూపర్వైజర్స్,ఎ యన్ యం లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఏర్పాటు-కృష్ణ



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 8**
రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పోస్టల్ శాఖ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తాడేపల్లిగూడెం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కే కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు లబ్ధిదారులకు అందజేస్తున్నారు అన్నారు. వాటికి సంబంధించిన నగదును ఐపిపిబి ద్వారా నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 15వ తేదీ వరకు ఖాతాలు తెరిచేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నామన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో గ్రామ వార్డు, సచివాలయాల స్థాయిల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. డివిజన్లో నిరుపయోగంగా ఉన్న 2.50 లక్షల ఖాతాలను పునరుద్ధరించడంతోపాటు కొత్త ఖాతాలను తెరవడం జరుగుతుందన్నారు. తమ డివిజన్లో ఉన్న 229 పోస్ట్ ఆఫీస్ ల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణ కోరారు.

# 10న జరగాల్సిన స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా

## గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 8:** ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ కోసం ఈ నెల 10, ఆదివారం నిర్వహించ తలపెట్టిన స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా పడినట్లు గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయశాంతి తెలిపారు. ఉచిత కోచింగ్ కు సాంఘిక సంక్షేమ శాఖ అనుమతి ఇచ్చారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన కారణంగా స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా పడిందన్నారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గారు... చట్టపరమైన చర్యలు మీపైనా ఉంటాయి.... ఎమ్మెల్యే నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,నవంబర్ 8 :** మాజీ ఎమ్మెల్యే గారు మీరు అధికారంలో ఉండగా చట్టాన్ని చేతులు తీసుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద నాయకులు మీద మీరు చేసిన మీరు చూపిన దాస్తీకానికి చట్టపరమైన చర్యలు ఉంటాయని వాటిని అనుభవించడానికి మీరు సిద్ధంగా ఉండండి అంటూ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రతినిధిగా అసభ్యంగా పోస్టింగ్లు పెట్టిన రంగంపేట మండలంలోని ఒక కార్యకర్తను పోలీసులు తీసుకుని వెళ్ళడాన్ని రాజకీయం చేస్తున్నారని, మీ హయాంలో మా కార్యకర్తల పైన 185 కేసులు నాపైనే 39 కేసులు పెట్టించి ఒక కేసులో అరెస్టు చేయించి నన్ను ఇబ్బంది పెట్టిన సంగతి మర్చిపోయారా డాక్టర్ గారు అంటూ ప్రశ్నించారు. మీ కార్యకర్తకు కష్టం కలిగితేనే కష్టమా..? మాకు నష్టం జరిగిన ఆ సమయంలో మీకు ఇష్టమయిందా...! అంటూ ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా ద్వారా తల్లిని దునుమాడుతూ చెల్లెలి వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ పోస్టింగులు పెట్టిన వర్ర రవీంద్ర రెడ్డి అరెస్టు గురించి ఎందుకు ఆందోళన చెందుతున్నామని, తల్లిని చెల్లిని కూడా వదిలిపెట్టని అటువంటి దుర్మార్గున్ని ఎందుకు వెనకేసుకొస్తున్నావ్ అని దుయ్యబట్టారు. ఓ పిడిఎఫ్ పేపర్లను సోషల్ మీడియాలోనూ నీవు నీ శకుని మామ కలిసి నా గురించి, నా భార్య గురించి రాసిన రాతలకు ఏమి సమాధానం చెబుతారని ఆ రాతలపై వివరణ ఇవ్వకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి వెనకాడనని రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పందలపాకలో హారన్ మొగిస్తేనే కేసు కట్టిన సందర్భాన్ని డాక్టర్ గారు మర్చిపోయినట్టున్నారు. అతి చిన్న సంఘటనకే కేసు కట్టించిన మీకు అసభ్యంగా పోస్టింగులు పెట్టిన వారిని అదుపులోకి తీసుకుంటే ఆందోళన ఎందుకు చెందుతున్నారో అర్థం కావడం లేదన్నారు. అనపర్తి మండలంలోని రామవరం పెదపర్తి పులుగుర్త దుప్పలపూడి గ్రామాలలో వెళ్ళ స్థలాల కోసం అంటూ భూములను సేకరించి దాదాపు 8 కోట్ల రూపాయలు లూటీ చేసారని ఆ విషయమై దర్యాప్తు జరిగిందని దానికి సంబంధించి మీ ధన దాహానికి ఐదుగురు అధికారులు కూడా బలయ్యారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రంగంపేట లో జరిగిన అక్రమాలకు ఐదుగురు అధికారులు బలయ్యారని బలబద్రపురం చెరువులో జరిగిన భారీ అవినీతి కూడా మీరు ఎంత మందిని బలి ఇవ్వనున్నారు అని అసహనం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతుందని దాదాపు కోటి 20 లక్షల రూపాయల అవినీతి జరిగినట్లుగా తేటతెల్లమవుతుందని దీనికి కూడా అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న మీరు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మీరు చేసిన అన్యాయాల పైన అక్రమాల పైన సోషల్ మీడియాలో మీరు పెట్టించిన పోస్టింగుల పైన సమాధానం ఇవ్వకపోతే మీకు మీ శకుని మామకు కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయన్న విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలకమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మెల్యే నెహ్రూ





**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 8:** టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి జ్యోతుల నెహ్రూతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నెహ్రూ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకోగా రంగనాయక మండపంలో జేఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు శ్రీవారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా నెహ్రూ కుటుంబ సభ్యులు అంతా కలిసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ఉచిత భోజనశాలలో అన్న ప్రసాదం స్వీకరించి అన్న ప్రసాదం పై భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి సేవకులుగా సేవ చేసే భాగ్యం కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తిరుమలకు వచ్చే భక్తుల సేవకు పునరంఅంకితం అవ్వడం ఆనందంగా ఉందని టీటీడీ బోర్డు సభ్యులందరం కలిసి తిరుమల పవిత్రత కాపాడడంతోపాటు తిరుమలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ లోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లసమస్యను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా-మద్దిపాటి





**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 6**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజును నల్లజర్ల ఆయన క్యాంపుకార్యాలయంలో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు 26, వేలు జీతం ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. వీరి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే వారి డిమాండ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజును కలిశారు. తమ గోడు విన్నవించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ఆయన కూడా స్పందించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్య తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 8 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బీజేపీ బలం

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్
- పార్టీ నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 8 :** పార్టీ ఎదుగుదల, ప్రస్థానానికి కార్యకర్తలే బలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక రామారావుపేటలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీకి కార్యకర్తలే ప్రాణమని, పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న పనులు, లక్ష్యాలను ప్రతీ ఇంటికి చేర్చడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో బలీయమైన శక్తిగా బీజేపీ ఎదుగుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వాలు తీసుకుంటున్నారని, టార్గెట్‌కు మించిన సభ్యత్వాలు నమోదవుతున్నాయని అన్నారు. నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయాన్ని వేదికగా చేసుకుని పార్టీని మరింత విస్తరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొర, చిలుకూరి రామ్ కుమార్, దుర్గా మోహనరావు, విత్తనాల వెంకటరమణ, చెరుకూరి రవికృష్ణ, అల్లు ప్రసాద్, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద హాస్పిటల్ ప్రారంభించిన... మంత్రి సుభాష్





**ముమ్మిడివరం పెన్ పవర్ నవంబర్ 8:** డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలో చిక్కాల ఆయుర్వేదం స్పెషాలిటీ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని కోరారు.డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ కోత, కుట్టు లేకుండా ఆధునిక పద్ధతులు ద్వారా వైద్యం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనతా హాస్పిటల్ డాక్టర్ జగన్మోహన్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర యస్సీ సెల్ అధ్యక్షుడు చెల్లి అశోక్,రంబాల రమేష్, కాశి లాజర్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సీఐ, ఎస్ఐ



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబర్ 8 :**చంద్రమ్మ కాలనీ లో ఉంటున్న కొరస రమేష్ పూరి గుడిసె గత రాత్రి మంటల్లో కాలిపోయి సర్వం కోల్పోయిన విషయం తెలుసుకుని వారి వంతు సహాయంగా జీలుగుమిల్లి సిఐ బి వెంకటేశ్వరరావు మరియు ఎస్ఐ పి నవీన్ కుమార్ కొరస రమేష్ కుటుంబానికి 5000 రూపాయలు విలువ చేసే బియ్యం,,దుప్పట్లు మరియు నిత్యవసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్నారు. అదేవిధంగా జీలుగుమిల్లి ఆదివాసి వైద్య సిబ్బంది కూడా ఆర్థిక సహాయం చేసి బాధితులకు తమ వంతు ఆర్థిక సహాయం చేశారు. వీరితో పాటు జీలుగుమిల్లి మాజీ సర్పంచ్ మొడియం రామచంద్రరావు, సిబ్బంది కిషోర్ పాల్గొన్నారు.

## ఇసుక కోసం వెళ్లి వాగులో నలుగురు గల్లంతు







**మూడు మృతదేహాల లభ్యం**



**గంగవరం/ అడ్డతీగల ,పెన్ పవర్ ,నవంబర్ 8:**అడ్డతీగల మండలం తిమ్మాపురం పంచాయతీ సమీపంలో గల బొంగరాలపాడు ఇసుక ర్యాంపు వద్ద శుక్రవారం ఉదయం ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ట్రాక్టర్ లోకి ఇసుక లోడ్ చేస్తూ ప్రమాదవశాస్తు ఏలేరు వాగు లోగల్లంతయ్యారు. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు కావడంతో కుటుంబీకులు సంఘటనా స్థలంలో కన్నీరు మున్నీరుగా విలపించారు. వీరమల్లు భూషణం(49), వీరమల్లు జై బాబు (26), చింత శ్రీను (19), చిన్న గుంతయ్య మృతి చెందగా భూషణం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి సొంతానికే ఇసుక తరలిస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకోవడం గ్రామస్తులు తోటి బంధువులు కన్నీరు మున్నేరుగా విల్లపిస్తూ తెలిపారు . విషయం తెలుసుకున్న రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత, అడ్డతీగల సీఐ నరసింహారావు , తాహసిల్దార్ శ్రీనివాస్,ఎస్సై బి . వినోద్ , వీఆర్వో వెంకయ్యమ్మ సంఘటనా స్థలానికి చేరుకుని వాగు వెంబడి గాలింపు చర్యలు చేపట్టారు . విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత సత్య ప్రభసంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు . ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహకారంతో ఏలేరు వాగులో మృతదేహాలు కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రం సమయానికి మూడు మృతదేహాలు లభ్యమైనట్లు సమాచారం .ఈ ప్రమాదానికి కారణాలపై పూర్తి దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు .

# ఏఈవో గా పెమ్మాడి బాధ్యతలు



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 8:**కాజులూరు మండలం గొల్లపాలెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) గా పెమ్మాడి వెంకట శ్రీనివాస వర్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఏఈవోగా నియమితులై ప్రమోషన్ పై కాజులూరు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు కరప మండలం గురజనాపల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు గా పని చేశారు. ప్రమోషన్ పై కాజులూరు మండలం వ్యవసాయ శాఖకు రావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మండల కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## విద్యార్థులుకి గుడ్ టచ్ బేడ్ టచ్ పైఅవగాహనా కల్పించిన



**ఎస్.ఐ శేఖర్ బాబు**

**అమలాపురం రూరల్ పెన్ పవర్ నవంబర్ 8:**స్థానిక మండలం జనుపల్లి గ్రామం మన్నాకాలనీలోని బాలికల హాస్టల్‌లో మహిళా సంరక్షణ కార్యక్రమంపై అమలాపురం రూరల్ ఎస్.ఐ శేఖర్ బాబు సిబ్బందితో కలిసి అవగాహన సమావేశం నిర్వహించారు.విద్యార్థులుకు మంచి స్పర్శ మరియు చెడు టచ్, ఈవ్ టీజింగ్, వెంబడించడం మరియు లైంగిక వేధింపుల వంటి అంశాలను అవగాహనా కల్పించారు తదుపరి సహాయం కోసం మేము మా సంప్రదింపు ఫోన్ నంబర్‌లను కూడా విద్యార్థులకు అందజేశామని అమలాపురం రూరల్ ఎస్. ఐ శేఖర్ బాబు తెలిపారు..

## వాగు లో జారిపడి యువకుడు మృతి



**చింతూరు, పెన్ పవర్, నవంబర్ :**మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్నా సొకులేరు వ్యూ పాయింట్ వద్ద వాగులొ స్నానానికి దిగిన గడ్డం సత్యం వరుణ్ 20 అనే యువకుడు కాలుజారి లోతట్టు ప్రదేశం లో మునిగి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మోతుగూడెం సబ్ ఇన్ స్పెక్టర్ కే, శివనారాయణ సంఘటన స్దలానికి సిబ్బందితొ చేరుకుని మృతదేహన్ని బయటకు తీసారు. మృతుడు రాజోలు గ్రామానికి చెందిన యువకుడని, నలుగురు స్నేహితులతో కలిసి వచ్చరని సోకిలేరు వాగులో స్నానం చెస్తుండగా కాలజారి పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి తదుపరి విచారణకై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# హలో మాల ఛలో కాకినాడ బహిరంగ సభకు తరలిరావాలి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 8:** జగ్గంపేట వాసుదేవ నగర్ బుద్ధుని పార్క్ లో కాకినాడ మాలల జేఏసీ జగ్గంపేట నియోజకవర్గ కన్వీనర్ మురారి రవికుమార్ ఆధ్వర్యంలో హలో మాల ఛలో కాకినాడ బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరించారు. కాకినాడ జేఏసీ కమిటీ క్రమశిక్షణ చైర్మన్ పులి ప్రసాద్, జగ్గంపేట నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ జుత్తుక నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18వ తేదీన జరగబోయే కాకినాడ బహిరంగ సభకు నియోజవర్గ దళిత మాలలు అందరూ తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇన్చార్జి సాదే నరేంద్రబాబు ఉన్నారు.

# నిర్ణీత రవాణా చార్జీలకే ఇసుక సరఫరా: కలెక్టర్ నాగరాణి

**వాహనం అవసరమైతే ఫెసిలిటేషన్ సెంటర్ కు ఫోన్ చేయాలి**



**పోడూరు పెన్ పవర్, నవంబర్ -8:** నిర్ణీత రవాణా చార్జీలకే ఇసుక సరఫరా చేసేందుకు వాహనాలను పొందవచ్చునని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో ఇసుక కొరత కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న వినియోగదారులకు మరింత సులువుగా ఇసుకను పొందేందుకు రీచ్ లను అందుబాటులో ఉంచడంతోపాటు, నిర్ణీత ధరలకే రవాణా వాహనాలను ఏర్పాటు చేయడానికి కూడా జిల్లా యంత్రాంగం చేసిన ప్రయత్నాలు ఫలించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలోని ట్రాన్స్పోర్ట్ లతో ఫలు దఫాలుగా చర్చించిన మీదట ఇసుక రవాణాకు నిర్ణీత ధరలకు వెహికల్స్ ను అందుబాటులో ఉంచేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. జిల్లాలోని ఇసుక వినియోగదారులు అధిక రవాణా చార్జీలు చెల్లించి ఇబ్బంది పడవలసిన అవసరం లేదని, జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్ నెంబర్లకు 93914 45753, 86682 91997, 81869 39223, 95501 75144 ఫోన్ చేసి వాహనాన్ని ఇసుక రవాణాకు పొందవచ్చునని తెలిపారు. సంబంధిత వాహనంలో వినియోగదారుడు నేరుగా రీచ్ కు చేరుకుని ఆధార్ కార్డు ద్వారా ఉచిత ఇసుకను లోడింగ్ చార్జీలతో పొందవచ్చునని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరుచున్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: కలెక్టర్ నాగరాణి

**విజేతలకు నగదు జ్ఞాపిక ప్రశంసాపత్రాల అందజేత**



**పోడూరు (భీమవరం కలెక్టరేట్) పెన్ పవర్, నవంబర్ -8:** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ సిహెచ్ నాగరాణి సూచించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో పాల్గొన్న తొమ్మిది మంది విద్యార్థులకు 30 వేల నగదు, జ్ఞాపకాలు ప్రశంసాపత్రాలను కలెక్టర్ నాగరాణి విజేతలకు అంత చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను అభినందిస్తూ, చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వరరావు, డిప్యూటీ డెమో పి.అనంతలక్ష్మి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వి.యస్ ఆర్.కె. కళ్యాణి కుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ నాగరాణి

**జిల్లావ్యాప్తంగా 90 ఆధార్ కేంద్రాల ఏర్పాటు**



**ఫోడూరు, పెన్ పవర్, నవంబర్ -8:** అపార్ ఐడి జనరేషన్ కు ప్రత్యేక ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ నాగరాణి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాధమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులకు అపార్ ఐ.డి జనరేషన్ చేయుటకు అవసరమైన ఆధార్ కార్డు డేటా సవరణలకు అన్ని మండలాలు, మున్సిపాలిటిలలోని గ్రామ, వార్డు సచివాలయములలో 90 ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 12 నుండి 28వ తేదీ వరకు 15 రోజుల పాటు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆచంట రూరల్ - 2 గ్రామాలు, ఆకువీడు - 4, అత్తిలి రూరల్ -3, భీమవరం రూరల్ - 6, భీమవరం అర్బన్ -4, యలమంచిలి-4, గణపవరం -4, ఇరగవరం రూరల్ -3, కాళ్ళ రూరల్ -4, మొగల్తూరు రూరల్ -4, నరసాపురం అర్బన్ -4, నరసాపురం రూరల్ -3, పాలకొల్లు రూరల్ - 4, పాలకొల్లు అర్బన్ -3, పాలకోడేరు -3, పెంటపాడు రూరల్ -2, పెనుగొండ -3, పెనుమంట్ర -3, పోడూరు -4, తాడేపల్లిగూడెం రూరల్ -4, తాడేపల్లిగూడెం అర్బన్ -4, తణుకు రూరల్ -2, తణుకు అర్బన్ -6, ఉండి రూరల్ -3, వీరవాసరం - 4 గ్రామాలు మొత్తం 90 గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, హెడ్మాస్టర్లు అందరూ విద్యార్థుల ఆధార్ డేటా సవరణలకు కావలసిన సంభందిత నమోదు పత్రాలు, నమోదు రుజువు పత్రాలతో ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని వారి ఆధార్ డేటాలో కావలసిన అన్ని సవరణలను, మార్పులు-చేర్పులను పూర్తి చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.





# జన్మించిన శిశువు, జన్మనిచ్చే తల్లి క్షేమంగా ఉండాలి: కలెక్టర్ నాగరాణి

- **లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**
- **ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి**

**పోడూరు (భీమవరం కలెక్టరేట్), పెన్ పవర్, నవంబర్ -8:**
జన్మించిన శిశువు జన్మనిచ్చే తల్లి క్షేమంగా ఉండాలని లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నాగరాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నాగరాణి అధ్యక్షతన మాతృ మరణాలు, శిశు మరణాలు, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు, సంతాన సాఫల్య కేంద్రాలుపై జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగు సెంటర్లను క్రమం తప్పకుండా పూర్తిస్థాయిలో తనిఖీ చేసి కంప్యూటరు డేటా, దస్త్రాల పూర్తి నివేదికలను అందజేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, ఇటువంటి సంఘటనలు ప్రోత్సహించినా, పరీక్షలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవు అన్నారు. స్త్రీ, పురుషులు సమాజంలో సమానమే అని నిష్పత్తి సమానంగా ఉన్నప్పుడే సమాజంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. లింగనిర్ధారణ పై అవగాహన కల్పించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఐఎంఈ, పోలీసు టీమ్ లుగా ఏర్పడి డెకాయ్ ఆపరేషన్ లను నిర్వహించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి.మహేశ్వరరావు, డిసిహెచ్ డా.పి.సూర్యనారాయణ, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యాధికారులు, ఐఆర్సియస్ చైర్మన్ డా. ఎం.ఎస్.వి.ఎస్ బద్రి రాజు, కమిటీ సభ్యులు, జిల్లా ప్రజారోగ్య నర్సింగు అధికారి జి.వెంకట రత్నం, డిప్యూటీ డెమో పి.అనంతలక్ష్మి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వి.యస్ ఆర్.కె. కళ్యాణి కుమారి, బాధిత కుటుంబాలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా విద్యా ప్రసన్న బాధ్యతలు



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 08:** ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బూసి విద్యా ప్రసన్నకు అదనపు బాధ్యతలు ఇస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం లికిత పూర్వకంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నామాల శ్రీనివాస్ ఉండగా ఆయన పదవీ కాలం ముగిసింది. పేద సామాన్య ప్రజల పట్ల నిలబడి వారికి న్యాయం జరిగేటట్లు చూస్తానని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించగా పలువురు ఆమెను అభినందించారు.

# గ్రామ సచివాలయ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

**పని ఒత్తిడి తగ్గించాలని వినతి**



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 08:** గ్రామ సచివాలయం ఏఎన్ఎంలు దీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు విధుల్లోని పనిభారం తగ్గించాలని ఎంపీడీఓ ఏ రాజును కోరారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు అందరూ శుక్రవారం ఎంపీడీఓ రాజును మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలోని విధులతో పాటు ఏకకాలంలో గ్రామ సచివాలయంలో విధులను కూడా నిర్వహించాలని అధికారుల నుంచి ఒత్తిడి ఎదురవుతుందన్నారు. ఇరు శాఖల పనులను ఒకేసారి ఎంత వరకూ చేయగలమంటూ వారు ప్రశ్నించారు. గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఏఎన్ఎంలు కేవలం వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించే పనులకే పరిమితం చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు నిర్వర్తించే బాధ్యతలను ప్రభుత్వం జీఓ రూపంలో విడుదల చేసిన విషయాన్ని ఎంపీడీఓ రాజుకు ఈసందర్భగా వివరించారు. ఉదయాన్నే నిద్ర లేసిన నాటి నుంచి రాత్రి పొద్దు పోయే వరకూ ఇరు శాఖలు నిర్వహిస్తున్న యాప్‌లలో వివరాలను పొందుపర్చలేక తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ఫీల్డ్ వర్క్ అధికంగా ఉన్నప్పుడే అర్జంట్‌గా పీహెచ్‌సీకి రావాల్సిన అవసరం ఏర్పడుతున్నప్పుడు తమ పరిస్థితి అగ్యోమచరంగా ఉంటుందన్నారు. గ్రామ సచివాలయంలో చేపట్టే విధులకు కనీసం సహాయకులైనా నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ రాజుకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో స్పందిస్తూ గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వ ఇప్పటికే విడుదల చేసిన జీఓలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ రాజు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ప్రతులను ఆయన పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు వెలువరించే వరకూ గ్రామ సచివాలయాల్లోని హౌసింగ్ సర్వేను ఖాళీ సమయాల్లో చేయాలని ఆయన కోరారు. గ్రామ సచివాలయ ఏఎన్ఎంలు డి,మంగాదేవి, ఎంఎం,శారద, ఎస్.రాణి ప్రియదర్శిని, ఎస్కె నాగూర్‌బీబీ, ఎస్.సంధ్యారాణి, సీహెచ్ ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారానికి ఎంపీడీఓ,ఎమ్మార్వో కు వినతి పత్రం .



**అల్లవరం,పెన్ పవర్,నవంబర్ 08.** 104 డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మార్వో వి.వి.ఎల్
నరసింహ రావు,ఎండిఓ కు బి.కృష్ణ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. 104 ఉద్యోగులు మాట్లాడుతూ తమకు మూడు నెలలుగా జీతాలు రావడం లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉందని అన్నారు. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డిఇఓ లకు జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .104 వైద్య సేవలు ప్రభుత్వమే పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్స్ ద్వారా నిర్వహించడం వలన క్యాబ్ కేవలం 50,000 రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజ ధనం వృధా కాకుండా చేయాలి ప్రజాధనం వృధా కాకుండా చెయ్యాలి. అరవిందు యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలి అలాగే 74 మంది
సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ ప్రకారం జీతాలు వేయాలి డి ఎస్ సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్ట్ లో పెట్టాలి ఉద్యోగుల కు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణ కుమారి, దయ చారి, శ్రీనివాసరావు,రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మహిళ సంరక్షణ పై అవగాహన సదస్సు.

**ఎస్.ఐ హరీష్ కుమార్**





**అల్లవరం, పెన్ పవర్,నవంబర్0 8:**
గొడి గురుకుల పాఠశాలలో అల్లవరం ఎస్.ఐ హరీశ్ కుమార్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా అమలాపురం సిఐ వీర బాబు పాల్గొన్నారు. విద్యార్థులుకు మంచి స్పర్శ మరియు చెడు టచ్, ఈవ్ టీజింగ్, వెంబడించడం మరియు లైంగిక వేధింపుల వంటి అంశాలను అవగాహనా కల్పించారు
సోషల్ మీడియా దుర్వినియోగం సైబర్ నేరాలు గురించి వివరించారు. సహాయం కోసం మేము మా సంప్రదింపు ఫోన్ నంబర్‌లను కూడా విద్యార్థులకు అందజేశామని అమలాపురం టౌన్ సీఐ వీర బాబుబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో అల్లవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గున్నారు.

